# వేసవిపూట బావిలో నీటి ఊట

- 6 నుంచి 7 మీటర్ల మేర ఉబికివచ్చిన గంగ
- వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేటలో వింత

వెల్గటూర్, మే 20: మూడు నెలల క్రితం ఎండిపోయిన వ్యవసాయ బావిలో మండు వేసవిలో నీరు ఉప్పొంగిన ఘటన వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. కిషన్‌రావుపేటలోని శివారులో అన్నమనేని సాధరావుకు చెందిన వ్యవసాయ బావి మూడు నెలల క్రితం పూర్తిగా ఎండిపోయింది. అయితే, సాధరావు భూమిని ఆనుకొని ఇంజపురి అంజి అనే హనుమాన్ భక్తుడికి కొంత భూమి ఉంది. అందులో చిన్నగా సీతారాముడి గుడి నిర్మించుకొని నిత్యం పూజలు చేస్తున్నాడు. అంజి మంగళవారం ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో పూజ చేసుకుంటున్న సమయంలో బావి నుంచి పెద్ద శబ్దం వచ్చింది. అటుగా వెళ్లి చూడగా బావి అడుగు నుంచి 6 నుంచి 7 మీటర్ల పైకి ఎగచిమ్ముతూ నీరు ఉబికి వస్తూ కనిపించగా, ఇది ఆంజనేయ స్వామి మహిమ అంటూ పూజలు చేశాడు. నీటి ఊట దాదాపు మూడు నుంచి నాలుగు గంటలపాటు కొనసాగింది. విషయం తెలిసి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో బావి వద్దకు చేరుకొని ఆశ్చర్యపోయారు. కాగా, ఈ ఘటనపై భూగర్భజల శాఖ అధికారులను వివరణ కోరగా, ఇది ఒక 'భూగర్భ జలాశయం నుంచి నీరు విడుదల'గా భావిస్తున్నట్లు చెప్పారు. భూమి లోపల ఉన్న పగుళ్లు, వాటిలో సుదీర్ఘ కాలంగా నిల్వ ఉన్న నీటి ఒత్తిడి వల్లే ఇలా జరిగే అవకాశం ఉందని విశ్లేషించారు. ఇది అరుదుగా కనిపించే ప్రకృతి వైపరీత్యమని పేర్కొన్నారు.


ఎండిపోయిన బావిలోంచి ఉబికి వస్తున్న నీరు

## తూముల మరమ్మతులు చేపట్టాలి

మెట్‌పల్లి, మే 20: మెట్‌పల్లి మండలం వెల్లుల్లలోని పెద్దచెరువు తూములకు మరమ్మతులు చేపట్టాలని మత్స్యకారులు మంగళవారం మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏవోకు వినతి పత్రం అందజేశారు. తూములు ఏళ్ల తరబడిగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో శిథిలావస్థకు చేరాయని, వాన కాలంలో ఎగువ ప్రాంతం నుంచి ఉధృతంగా వచ్చే నీటితో నిండుకుని చెరువు కట్ట తరచూ కోతకు గురై ఆయకట్టు పరిధిలోని పొలాలు దెబ్బతినడం, చెరువులోని చేపలు కొట్టుకుపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తూములకు మరమ్మతులు చేపడితే ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరదనీరు దిగువకు సాఫీగా వెళ్లే అవకాశం ఉంటుందని, మరమ్మతుల కోసం నీటి పారుదల శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం దృష్టికి తమ వినతిని తీసుకెళ్లి తూముల మరమ్మతులకు నిధులు మంజూరు చేయించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కంతి హరికుమార్, ఉపాధ్యక్షుడు లక్కంపల్లి రమేశ్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

పెగడపల్లి, మే 20: పెగడపల్లి మండలం నర్సింహునిపేటలో ఇటీవల షార్ట్ సర్క్యూట్‌తో ఆరెల్లి చంద్రమ్మ–దుర్గయ్యకు చెందిన ఇల్లు దగ్ధమైంది. ఈ విషయమై మాజీ సర్పంచ్, ఎల్లాల శీనన్న సేవా సమితి సభ్యుడు నేరువట్ల బాబుస్వామి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. పోస్ట్‌కు స్పందించిన దుబాయ్‌లోని ఎల్లాల శీనన్న సేవా సమితి సభ్యులు దాతల సహకారంతో రూ.20 వేలు సేకరించారు. మంగళవారం జగిత్యాలకు చెందిన సామాజిక సేవకుడు, డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నేరువట్ల బాబుస్వామి, సేవా సమితి సభ్యులు నేరువట్ల రాజశేఖర్, దొమ్మటి కిరణ్, ప్రణయ్, కొత్త కళ్యాణ్, కంచు కొమురన్న, చిలుముల రమేశ్, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, కొమ్ము రాజేశం, సుధాకర్, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

కోరుట్ల, మే 20: పట్టణంలోని వాసవి కల్యాణ భవనంలో మంగళవారం స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఉచితంగా మెగా వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. వైద్య శిబిరంలో కరీంనగర్‌లోని ఫార్చ్యూన్ మెడికేర్ దవాఖాన వైద్యులు వైద్య సేవలందించారు. సుమారు 200 మందికి వివిధ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ చారి, సీనియర్ సేల్స్ మేనేజర్ పర్వతి సురేందర్, ఫార్చ్యూన్ మెడికేర్ దవాఖాన మేనేజర్ గజవెల్లి గణేశ్, నిర్వాహకులు జగన్, రాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336372-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

## జయంత్యుత్సవాలకు పటిష్ట బందోబస్తు


మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్

మల్యాల, మే 20: కొండగట్టులో ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. నాచుపల్లిలోని జేఎన్‌టీయూలో మంగళవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, 800 మంది సిబ్బందితో మూడు షిఫ్టుల్లో ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్నామని, కొండపైకి వచ్చే వాహనాలను పార్కింగ్ స్థలాల వద్ద నిలుపుదల చేయాలన్నారు. ప్రత్యేక పాసులు ఉన్న వారిని, ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వాహనాలను మాత్రమే కొండపైకి పంపించాలన్నారు. కమాండ్‌కంట్రోల్ ద్వారా భక్తుల రద్దీని గమనిస్తామని, వైర్‌లెస్ సెట్ ద్వారా అప్పటికప్పుడు పలు సూచనలు, సందేహాల నివృత్తి, ఆదేశాలను సైతం జారీ చేస్తామన్నారు. పోలీస్ శాఖ తరఫున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్ఠ బందోబస్తు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ, రాములు, ఎస్బీఐ ఆరిఫ్ అలీఖాన్, సీఐలు నీలం రవి, రాంనర్సింహారెడ్డి, సురేశ్, అనిల్, ఆర్ఐ వేణు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి

కథలాపూర్, మే 20: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రపంచం గర్వించదగిన నిర్మాణాలు చేపట్టారని, ఆయన చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఆనవాళ్లు చెరిపేస్తే చెరగవని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి పేర్కొన్నారు. కథలాపూర్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ సచివాలయం, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, యాదాద్రి దేవాలయం తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో నిర్మించారని గుర్తుచేశారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించే స్మారక జ్యోతి, అంబేద్కర్ విగ్రహాన్ని మిస్ వరల్డ్ పోటీదారులకు చూపిస్తే రాష్ట్ర గొప్పతనం మరింత వ్యాపిస్తుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన వాటినే మిస్ వరల్డ్ పోటీదారులకు చూపించడమే కాంగ్రెస్ ప్రభుత్వానికి దిక్కయిందన్నారు.

## హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాలు ప్రారంభం


స్వామి వారికి పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే సత్యం, భద్రాద్రి, కొండగట్టు ఆలయాల అధికారులు, అర్చకులు

మల్యాల, మే 20: కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాలను అర్చకులు, వేద పండితులు మంగళవారం ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా ఆంజనేయ స్వామి మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. భద్రాచలం సీతారాచంద్రస్వామి దేవస్థానం తరఫున స్వామి వారికి పట్టువస్త్రాలతో పాటు పోచంపల్లి చేనేత పట్టు వస్త్రాలను ఆలయ ఈవో రమాదేవి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కొండగట్టు ఆలయ ఈవో శ్రీకాంతరావు తీసుకురాగా, ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయ స్వామి వారిని పట్టువస్త్రాలతో అలంకరించారు. అనంతరం ఆలయ ఆశీర్వచన మండపంలో స్వామి వారి ఉత్సవమూర్తులను పల్లకీపై ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సాంస్కృతిక ఇన్‌చార్జి హరిహరనాథ్ ఆధ్వర్యంలో కళాకారుల బృందం చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ఆలయ ప్రధానార్చకులు రామకృష్ణ, జితేంద్రప్రసాద్, రఘు, ఉప ప్రధానార్చకులు చిరంజీవి, రాము, పర్యవేక్షకులు సునీల్, హరిహరణాథ్, నీల చంద్రశేఖర్, వేదపండితులు రాజేశ్వర్‌రావు, పెద్దన్నశర్మ, తదితరులు పాల్గొన్నారు. కాగా, హనుమాన్ దీక్షాపరులు కొండగట్టుకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. కాలినడకన వచ్చిన భక్తులు కొండగట్టు గుట్ట కింది నుంచి ఘాట్ రోడ్డు, పురాతన మెట్ల దారి ద్వారా కాలినడకన ఆలయానికి చేరుకుంటున్నారు. మాల విరమణ మండపంలో ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని ప్రతిష్ఠించి ఉదయం నుంచే అర్చకులు మాల విరమణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మల్యాల, మే 20: మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో 38 మంది లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునీందర్, నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, ముత్యాల రాంలింగారెడ్డి, నేరెళ్ల సతీశ్‌రెడ్డి, అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, సంత ప్రకాశ్‌రెడ్డి, ప్రతాప్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ముత్యాల నరసింహారెడ్డి, దొంగ ఆనందరెడ్డి, నరసింహారెడ్డి, భూమయ్య, దారం ఆదిరెడ్డి, నల్ల తిరుపతిరెడ్డి, మిలటరీ శ్రీనివాస్, హరినాథ్, నక్క అనిల్, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.


ఆలయ అధికారులకు మ్యాట్ అప్పగిస్తున్న దాతలు

## అంజన్న ఆలయానికి మ్యాట్ అందజేత

మల్యాల, మే 20: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో భక్తుల సౌకర్యార్థం వినియోగించేందుకు గానూ హైదరాబాద్‌కు చెందిన పలువురు స్నేహితుల బృందం 2079 ఫీట్ల మ్యాట్ (కార్పెట్)ను ఆలయ అధికారులకు విరాళంగా అందజేశారు. ఇటీవల కొండగట్టు అంజన్న ఆలయానికి వచ్చిన రచ్చ రాజేశ్, జయంత్, వెంకట్ నాయక్, పురుషోత్తంరెడ్డి కలిసి రాగా, భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రహించి తమవంతుగా రూ. 2.50 లక్షలతో మూడు ఫీట్ల వెడల్పుతో కూడిన 2079 ఫీట్ల కార్పెట్‌ను కొనుగోలు చేశారు. ఈ క్రమంలో మంగళవారం కొండగట్టుకు వచ్చి ఆలయ ఈవో శ్రీకాంతరావు, జగిత్యాల ఆర్డీవో పులి మధుసూదన్‌కు అందజేశారు. దాతలను స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు. అలాగే, దాతలను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రతిభావంతులకు సత్కారం

మెట్‌పల్లి, మే 20: పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన మెట్‌పల్లి పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులను స్థానిక రిలయన్స్ ట్రెండ్స్ షోరూం ఆధ్వర్యంలో మంగళవారం శాలువాలతో సన్మానించారు. అలాగే, షాపింగ్ కోసం నగదు కూపన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ట్రెండ్స్ మేనేజర్ వినోద్‌కుమార్, సిబ్బంది గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ

ధర్మపురి, మే 20: ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రానికి మంగళవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జరిపించుకున్నారు. అనంతరం ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివారలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

జగిత్యాల రూరల్, మే 20: జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామానికి చెందిన తాళ్లపల్లి శంకర్ రావు అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. అలాగే, గ్రామానికి చెందిన గౌరి శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు వొద్దినేని రామ్మోహన్ రావు, ఆనందరావు, వేణుగోపాల్ రావు, సత్యానారాయణ రావు, తిరుపతి, శ్రీనివాస్, మహేశ్, గంగన్న, మల్లేశ్, శ్రీపాల్ తదితరులున్నారు.

## పశువైద్య శిబిరం

పెగడపల్లి, మే 20: పెగడపల్లి మండలం దోమలకుంటలో మంగళవారం మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. 73 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి హేమలత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మతిన్, జానీపాషా, మార్కెట్ డైరెక్టర్ దేశెట్టి లక్ష్మీరాజం, నాయకుడు తొట్ల గంగాధర్, రైతులు ఉన్నారు.

## అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

కోరుట్ల, మే 20: కోరుట్ల పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుతో పాటు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు వినతి పత్రం అందజేశారు. సీఎం సానుకూలంగా స్పందించినట్లు నర్సింగరావు పేర్కొన్నారు.

## సద్వినియోగం చేసుకోవాలి

కథలాపూర్, మే 20: వేములవాడ–ముంబై వెళ్లే ఆర్టీసీ బస్సును కథలాపూర్‌లో విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజలు చాలా మంది ఉపాధి కోసం ముంబై వెళ్లారని, వారి సౌకర్యార్థం వేములవాడ–ముంబై బస్సు ఏర్పాటు చేశామన్నారు. బస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పులి శిరీషా, నాయకులు కాయితి నాగరాజు, తొట్ల అంజయ్య, పులి హరిప్రసాద్, ఎండీ అజీమ్, లింగంగౌడ్, ధనుంజయ్‌రెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ

కథలాపూర్, మే 20: కథలాపూర్ జడ్పీ హైస్కూల్‌లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంలు, ఎస్జీటీలకు శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభించారు. శిక్షణ తరగతులను కరీంనగర్ డైట్ ప్రిన్సిపాల్, జిల్లా పరిశీలకుడు మొండయ్య, లెక్చరర్ మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

సారంగాపూర్, మే 20: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఎస్జీటీలు, ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కిశోర్, రిసోర్స్ పర్సన్లు ఉమేశ్, నరేశ్, రాజేంద్రప్రసాద్, రవీందర్, మునీందర్, శారద, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్రవైద్య శిబిరం

కథలాపూర్, మే 20: కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలో మండల కేంద్రానికి చెందిన త్రినేత్రి ఐ కేర్ సెంటర్, ఆప్టికల్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 56 మందికి కంటి పరీక్షలు చేసినట్లు వైద్యుడు మైస శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నరహరి, నాయకుడు జెల్ల వేణుగోపాల్, సీసీ అంజయ్య, ఉడుగుల రాజేందర్, రాజేశ్ పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

జగిత్యాల, మే 20: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ జలపతి, గంగాధర్ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సత్కారం

ఇబ్రహీంపట్నం, మే 20: ఇబ్రహీంపట్నం తహసీల్దార్‌గా పని చేసి బదిలీపై నిజామాబాద్‌కు వెళ్తున్న తహసీల్దార్ ప్రసాద్‌ను మంగళవారం స్థానిక రైతు వేదికలో మండలస్థాయి అధికారులు శాలువాలతో సన్మానించారు. నాయబ్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ప్రసాద్‌కు ఇన్‌చార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగించారు. కాగా, ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. అధికారులు, కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టిసారించాలి

సారంగాపూర్, మే 20: నర్సరీల్లో మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ సూచించారు. మండలంలోని అర్పల్లి గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపడుతున్న వన నర్సరీని పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. గ్రామంలో 2025–26 సంవత్సరానికి గానూ నూతనంగా ఏర్పాటు చేసే వన నర్సరీకి స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనార్దన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## తూనికలు, కొలతల దినోత్సవం

జగిత్యాల, మే 20: జగిత్యాలలోని సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో మంగళవారం ప్రపంచ తూనికలు, కొలతల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, తూనికలు, కొలతల శాఖ రిటైర్డ్ ఉద్యోగులు వేణుగోపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బక్రీద్ ప్రశాంతంగా జరుపుకోవాలి

జగిత్యాల టౌన్, మే 20: బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ కోరారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం హిందూ, ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆవులు, లేగ దూడలను వధించవద్దన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్లాటర్ హౌస్‌ల వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అశోక్‌కుమార్, అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజమే లక్ష్యం


మాట్లాడుతున్న ఎస్టీఎస్ ఆంజనేయులు

మెట్‌పల్లి రూరల్, మే 20: క్షయ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఎస్టీఎస్ ఆంజనేయులు కోరారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ వంద రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం మెట్లచిట్టాపూర్‌లో మండల వైద్యాధికారి డాక్టర్ అంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీఎస్ మాట్లాడుతూ, క్షయ అనుమానితులను స్థానికంగా పరీక్షించి, ఎక్స్‌రే తీసి ఫలితాలు వెంటనే తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ ఆంజనేయులు, ఎంఎల్‌హెచ్‌పీ అఖిల, సూపర్‌వైజర్ ప్రభావతి, అచ్యుత్‌రావు, ఎల్టీ సతీశ్, ఏఎన్‌ఎం ప్రియదర్శిని, ఆశ కార్యకర్తలు నీరజ, మంజుల, మమత, వాణి పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి పరామర్శ

పెగడపల్లి, మే 20: పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో సోమవారం విద్యుత్ షాక్‌తో మృతిచెందిన రైతు ఎడ్ల రాజేందర్ రెడ్డి కుటుంబాన్ని మంగళవారం విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌కు ఫోన్ చేసి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం వెంటనే అందేలా చూడాలని ఆదేశించారు. ప్రమాదం పట్ల నిర్లక్ష్యం వహించిన విద్యుత్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, ఫోన్‌లో విద్యుత్ అధికారులను ఆదేశించారు. రాజేందర్‌రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రాములుగౌడ్, వైస్ చైర్మన్ సత్తిరెడ్డి, నాయకులు, తదితరులున్నారు.


రాజేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్

## సురేందర్‌రావుకు ఎమ్మెల్సీ పరామర్శ

జగిత్యాల టౌన్/మేడిపల్లి, మే 21: జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వొద్దినేని హరిచరణ్‌రావు తండ్రి సురేందర్‌రావు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని అపోలో దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం ఎమ్మెల్సీ ఎలగందుల రమణ వెళ్లి సురేందర్‌రావును పరామర్శించారు. సురేందర్‌రావు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సంపత్‌కుమార్, నాయకుడు సాయికుమార్, తదితరులున్నారు.

## జీలుగ విత్తనాల ధర తగ్గించాలి

రాయికల్, మే 20: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన జీలుగ విత్తనాల ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రైతులు, రైతు సంఘాల నాయకులు మంగళవారం రాయికల్ సహకార సంఘం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల కో–ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాపాలన అంటే ప్రజల రైతుల నడ్డి విరచడమేనా అని విమర్శించారు. ప్రభుత్వం జీలుగ విత్తనాల ధర రెండింతలు పెంచడంతో రైతులపై ఆర్థికంగా భారం పడుతున్నదన్నారు. అనంతరం రైతులతో కలిసి మండల వ్యవసాయాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు మల్లారెడ్డి, తిరుపతి, సంజీవ్, నరేశ్, గంగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు వివాహం చేసుకుంటే ప్రోత్సాహకం

జగిత్యాల రూరల్, మే 20: ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే రూ. లక్ష ప్రోత్సాహకం అందజేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు మంగళవారం తెలంగాణ దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ స్టేట్ కోఆపరేటీవ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్యాణలక్ష్మితో పాటు అదనంగా రూ. లక్ష ప్రోత్సాహకం అందిస్తారని తెలిపారు.

## రాహుల్‌గాంధీ దేశాన్ని అవమానించాలని చూస్తున్నరు

జగిత్యాల టౌన్, మే 20: రాహుల్‌గాంధీ దేశాన్ని అవమానించాలని, దేశ ప్రతిష్టతను దిగజార్చాలని చూస్తున్నారని భారత్ సురక్ష సమితి నాయకులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని భారత్ సురక్ష సమితి కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సాయుధ దళాలకు జరిగిన నష్టాలను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ఎక్స్‌లో చేసిన పోస్ట్‌పై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి సభ్యులు ఏసీఎస్ రాజు, ఎండి శమీయొద్దీన్, పుప్పాల సత్యనారాయణ, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, నారెందుల శ్రీనివాస్, ఎడమల వెంకట్‌రెడ్డి, బండారి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

మెట్‌పల్లి, మే 20: లేబర్ కోడ్‌లను రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మిక సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, ఏఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ మేరకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయ డీఏవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఎండీ ఉస్మాన్, చింత భూమేశ్వర్, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల, మే 20: కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ముక్రం డిమాండ్ చేశారు. జగిత్యాల కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్‌లో అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఇరుగురాల భూమేశ్వర్, వెన్న మహేశ్, రామిల్ల రాంబాబు, హనుమంతు పాల్గొన్నారు.

## బీఎన్ రావు ఫౌండేషన్ ఔదార్యం

కరీంనగర్‌విద్యానగర్, మే 20: ఇబ్రహీంపట్నం మండలం, పకీర్ కొండాపూర్ గ్రామానికి చెందిన శివకుమార్ అనే యువకుడికి కొంతకాలంగా లివర్ రక్తనాళంలో ప్రసరణ మందగించడంతో నిమ్స్‌లో వైద్య చికిత్స కోసం డాక్టర్ బి.ఎన్.రావు రూ. 20 వేలు ఆర్థిక సాయం అందించారు. కోరుట్లకు చెందిన డాక్టర్ అనుప్‌రావు రోగి ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని స్వయంగా రూ.20 వేలు సాయం చేయడంతోపాటు బీఎన్ రావు ఫౌండేషన్‌కు తెలపడంతో.. డాక్టర్ బి.ఎన్.రావు 20వేల రూపాయల చెక్కును మంగళవారం శివకుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ డాక్టర్ బి.ఎన్.రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ


గొల్లపల్లి: మండల కేంద్రంలో రైతుకు జీలుగ విత్తనాలు ఇస్తున్న ఏవో

సారంగాపూర్/గొల్లపల్లి/మేడిపల్లి, మే 20: సారంగాపూర్ సహకార సంఘంతో పాటు గొల్లపల్లిలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, మేడిపల్లి, భీమారం మండలాల్లోని సహకార సంఘాలు, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల్లో మంగళవారం రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏవోలు ప్రదీప్ రెడ్డి, కరుణ, ముక్తీశ్వర్, ఏఈవోలు వెంకటేశ్, సురేందర్‌నాయక్, సౌమ్య, నరేందర్, మాజీ ప్రజాప్రతినిధులు గుర్రాల రాజేందర్ రెడ్డి, కొండ్ర రాంచందర్ రెడ్డి, ఎండీ ఇబ్రహీం, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, సుధవేని గంగాధర్‌గౌడ్, కొప్పెర లింగారెడ్డి, సహకార సంఘం చైర్మన్ ఏలేటి నర్సింహ రెడ్డి, వైస్ చైర్మన్ బాపిరాజు, సీఈవో శివకుమార్, గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, మే 20: జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో రైతులకు జీలుగ విత్తనాల పంపిణీని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ మంగళవారం ప్రారంభించారు. సహకార సంఘం అధ్యక్షుడు పత్తిరెడ్డి మైపాల్ రెడ్డి, ఏడీఏ తిరుపతి నాయక్, కార్యదర్శి వేణు, ఏఈవోలు వరుణ్, నాగరాజు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పంటల సాగుపై అవగాహన

సారంగాపూర్, మే 20: సారంగాపూర్, బీర్‌పూర్ మండల కేంద్రాల్లోని రైతువేదికల ఆవరణలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల సాగుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, రైతులకు వానకాలం పంటల సాగు, సూచనలు, సలహాలు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఏవో ప్రదీప్ రెడ్డి, ఏఈవోలు వెంకటేశ్, వినోద్, ఆదర్శ రైతులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవన్‌రెడ్డి జగిత్యాలకు చేసిందేమి లేదు..?

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, మే 20: 'జీవన్‌రెడ్డి తన హయాంలోనే జగిత్యాల అభివృద్ధి చెందిందని చెప్పడం సరికాదు. ఆయన పాలనలో చేసిందేం లేదు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పించలేదని' ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాలలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి, మంత్రులతో తాను సన్నిహితంగా ఉండడం చూసి జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారని, ఆవేశంతో ఊగిపోతున్నారని మండిపడ్డారు. జీవన్ అంటే జగిత్యాల.. జగిత్యాల అంటే జీవన్ అని ప్రచారం చేసుకుంటున్నారని, అంటే మరే ప్రజాప్రతినిధి ఇక్కడ లేరా..? చెప్పాలని ప్రశ్నించారు. జీవన్‌రెడ్డి తన పాలనలో కుటుంబ రాజకీయాన్ని ప్రోత్సహించి, ద్వితీయ స్థాయి నాయకత్వం లేకుండా చేశారని, 2018 పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అర్వింద్‌కు మద్దతు ఇచ్చానని మీడియా ముఖంగా చెప్పిన విషయాన్ని ఇంకా ఎవరూ మర్చిపోలేదన్నారు. తన సమీప బంధువు అయిన జువ్వాడి చొక్కారావు, వెలిచాల జగపతి రావు హయాంలో జగిత్యాల అభివృద్ధికి నోచుకుందని స్పష్టం చేశారు. ఇకనైనా కక్ష సాధింపు రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో నాయకులు కొలుగూరు దామోదర్ రావు, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, గిరి నాగభూషణం, అడువాల జ్యోతి–లక్ష్మణ్, గుర్రాల రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయిలో విద్యను బలోపేతం చేయాలి

కోరుట్ల, మే 21: పాఠశాల స్థాయి నుంచి విద్యను బలోపేతం చేయాలని మండల విద్యాధికారి గంగుల నరేశ్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం 'ఆన్ కెపాసిటీ బిల్డింగ్ ఫర్ ప్రైమరీ స్కూల్ టీచర్స్' కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో గంగుల నరేశ్ మాట్లాడుతూ, విద్యార్థులకు విషయ పరిజ్ఞానంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా బోధన మెరుగుపరచాలన్నారు. విద్యార్థులకు బోధన సామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు అందె శివప్రసాద్, సిరిపురం శ్రీనివాస్, అంకం దామోదర్, గంగుల రణధీర్, అన్నం మహేశ్, మాసం చిరంజీవి, కోసరి శేఖర్, సీఆర్పీలు గంగాధర్, దేవేందర్, సత్యనారాయణ, మన్విత, జ్యోతి, కంప్యూటర్ ఆపరేటర్ రాజేశ్వర్, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.